

# చెక్‌డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు ఫుల్

వేల్పూర్, సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని పెద్ద వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంపై నుంచి వరదనీరు ప్రవహిస్తున్నది. వారం రోజుల క్రితం కురిసిన వర్షంతో వరద వాగులోకి చేరుతోంది. వాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో భూగర్భజలాలు గణనీయంగా పెరిగాయని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి కృషి చేసిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి రుణపడి ఉంటామని పేర్కొంటున్నారు.



మాట్లాడుతున్న రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజ్

## గ్రామస్తులు కలిసి మెలసి ఉండాలి

రెంజల్, సెప్టెంబర్ 30: తొందర పాటు నిర్ణయాలతో గొడవలకు కారణం కాకుండా గ్రామస్తులు అందరూ కలిసి మెలిసి సోదరభావంతో మెలగాలని బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజు అన్నారు. మండలంలోని బోర్గాంలో గతంలో గొడవ చోటుచేసుకోగా శనివారం పంచాయతీ కార్యాలయంలో ఇరువర్గాలతో సీఐ సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై ఉదయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ గోజ్జ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


HDFC BANK We understand your world HDFC బ్యాంక్ లిమిటెడ్

డి.నెం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500 016, మొబైల్: +91-9010878625.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేసారు. **వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

| వినియోగదారు పేరు | 13(2) నోటీసు తేది | నోటీసు మొత్తం |
|---|---|---|
| 1) **ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్:** ప్రాతినిధ్యం వహించు దాని ప్రొప్రయిటర్: సయ్యద్ రవూఫుద్దీన్. | 01/06/2023 | రూ.3,94,905/- (మూడు లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) |

**స్థిరాస్తుల వివరణ:** 1) తెలంగాణ, నిజామాబాద్, బోధన్ టౌన్ మరియు మండలం, మసీద్-ఇ-రజాక్ దగ్గర బోధన్ నుండి నిజామాబాద్ మెయిన్ రోడ్ పడమర వైపున బోధన్ తర్ఫా దౌత్యాల్ గ్రామ శివారు వద్దగల సర్వే నెం. 274/Aలో 66.66 చ.గజాలు లేదా 55.73 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి, ఇం.నెం. 1-4-341/1/A యావత్తూ యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానంలో తనఖా. **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: పొరుగువారి షాపు, తూర్పు: 100' వెడల్పు R&B రోడ్ (బోధన్ నుండి నిజామాబాద్), పడమర: పొరుగువారి భూమి.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **25 సెప్టెంబర్, 2023**న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**తేది: 01-10-2023** **అధీకృత అధికారి,**
**ప్రదేశం: హైదరాబాద్** **HDFC బ్యాంక్ లిమిటెడ్.**



**KSHATRIYA COLLEGE OF ENGINEERING**

Approved by AICTE, New Delhi & affiliated to JNTUH, Hyderabad
NH-63, Chepur - Armoor, 503 224, Dt. Nizamabad. Mobile: 99892 88829

**Admission Notification for 2023-24 ' B ' Category Seats in MBA**

Applications are invited from eligible candidates for admission in the MBA course under 'B' category seats **Code: K C E A**

| Course | Intake | 'B' Category Seats |
|---|---|---|
| MBA | 60 | 18 |

Eligible candidates may obtain application forms from the college office on all working days or download from college website www.kcea.ac.in Filled in application along with copies of certificates and registration fee of Rs. 500/- can be submitted in the college office on or before **07.10.2023.** Admissions will be made as per Telangana Govt. rules. **Sd/- PRINCIPAL**


# ముగిసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

**20 రోజుల్లో సుమారు 10వేల మంది అభ్యర్థులకు లైసెన్స్‌లు**



డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తులను ఎంపీవీఐ కార్యాలయంలో అందజేస్తున్న నిర్వాహకులు

శక్కర్‌నగర్, సెప్టెంబర్ 30: బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌మేళా' శనివారం ముగిసింది. నియోజకవర్గంలోని యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లను ఉచితంగా ఇప్పించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో ఈ మేళాను సెప్టెంబర్ 10న ప్రారంభించారు. ఈనెల 25వ తేదీ వరకు డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పిస్తామని చెప్పినా, పలువురి నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు మరో ఐదు రోజుల పాటు ఈమేళాను కొనసాగించారు. మొత్తం 10వేల మంది దరఖాస్తులు చేసుకోగా, ఇప్పటి వరకు సుమారు ఆరువేల మందికి లర్నింగ్ లైసెన్స్‌లు చేతికి అందాయని, మిగతా అభ్యర్థులకు కూడా లర్నింగ్ లైసెన్స్‌లు అందుతాయని నిర్వాహకులు తెలిపారు. కాగా, లర్నింగ్ లైసెన్స్ కాలపరిమితి ముగిసిన అనంతరం అభ్యర్థులు రెన్యూవల్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించి, అన్ని సౌకర్యాలు సమకూర్చిన బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్‌కు పలువురు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ హుండీ చోరీ

శక్కర్‌నగర్, సెప్టెంబర్ 30: బోధన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ దివ్య సంజీవనీ ఆంజనేయస్వామి ఆలయంలో హుండీని గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. ఆలయం గర్భగుడి ఎదుట ఉన్న హుండీ తాళం పగులగొట్టి, అందులోని డబ్బులను దొంగిలించారు. ఆలయ పూజారి శనివారం ఉదయం ఆలయంలో పూజలు చేసేందుకు వెళ్లగా హుండీ పగులగొట్టి ఉండడం చూసి, చోరీ జరిగినట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.. కాగా, ఈ ఆలయం నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారి పక్కనే ఉన్నప్పటికీ తరుచూ ఆలయంలో హుండీ చోరీకి గురవుతోంది. ఒకే వ్యక్తి ఈ చోరీలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని పట్టణ పోలీసులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బోధన్, సెప్టెంబర్ 30: ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యాన్ని పాటిస్తూ, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని బోధన్ జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ రహీం అన్నారు. శనివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్' పక్షోత్సవాల్లో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిశుభ్రతతో పాటు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వీటికి దూరంగా ఉండాలంటే పరిశుభ్రత పాటించాలన్నారు. 15రోజుల పాటు వైద్యశాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపై అవగాహన

ఎడపల్లి , సెప్టెంబర్ 30: మండలంలోని జైతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్, డెంగీ, మలేరియా వంటివి రాకముందే జాగ్రత్త వహించాలని, దోమకాటు నుంచి తప్పించుకోవాలని అన్నారు. ఇండ్లలో దోమ తెరలు వాడాలని, ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండే చోట కిరోసిన్ పిచికారీ చేయాలని అన్నారు. గ్రామంలో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని సూచించారు. ఇండ్లలో నీటి కుండీలను ఒకరోజు ఖాళీగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి వేముల సహకారంతో హెల్మెట్ల పంపిణీ



హెల్మెట్లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్, సెప్టెంబర్30: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అందజేసిన హెల్మెట్లను శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు యువకులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించడంతో పాటు హెల్మెట్లను కూడా మంత్రి అందజేశారని అన్నారు. మండలంలో దాదాపు 1200 మంది యువకులకు మంత్రి ద్వారా మేలు చేకూరిందని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ దడివె నవీన్, రోహిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్‌కు సమాచారం అందించాలి



మాట్లాడుతున్న ఎస్సై అంజమ్మ

ఆర్మూర్, సెప్టెంబరు30: ఎవరైనా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా వెంటనే షీ టీమ్‌కు సమాచారం అందించాలని ఆర్మూర్ ఎస్సై అంజమ్మ అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ నేరాలపై శనివారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... సమాచారం ఇచ్చిన మహిళల పేర్లు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యే వారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. అనంతరం క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీమ్‌కు ఫిర్యాదు చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ముత్యంరాజ్, షీ టీమ్ ప్రతినిధులు విష్ణేశ్, సుమతి, సుకన్య, కళాశాల ప్రిన్సిపాల్ ధనవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



క్రీడాకారిణిని అభినందిస్తున్న హెచ్ఎం

మెండోరా, సెప్టెంబర్ 30: జడ్పీహెచ్ఎస్ మామిడిపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ బాలబాలికల పోటీల్లో ప్రతిభ చూపిన మెండోరా క్రీడాకారిణి ఎస్‌కే.సమీరా రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మచ్చర్ల లక్ష్మీరాజారెడ్డి, ఎంపీటీసీ ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశం

శక్కర్‌నగర్, సెప్టెంబర్ 30: బోధన్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో శనివారం ఎంబీసీ రాష్ట్ర కార్యవర్గ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుమ్ముల అశోక్‌రెడ్డి ముగ్గురు విద్యార్థులను చేర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లహరిప్రవీణ్, లక్ష్మణ్, భూమన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న గుమ్ముల అశోక్ రెడ్డి, నాయకులు